# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 144 సోమవారం 09-03-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రైమ్ కౌంటర్ News ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# దయలేని ఓటర్

- అత్యంత అవినీతి పరులుగా మారుతున్నా ఓటర్లు!
- 100 పెప్పర్స్ కోటర్ సీసా మీద ఓడిపోతున్నా బ్లెండర్ స్ప్రైడ్ క్వార్టర్ సీసా
- మటన్ మీద ఓడిపోతున్న చికెన్
- ఎక్కువ పైసల మీద ఓడిపోతున్నా తక్కువ పైసలు
- అంగట్లో సరుకుగా మారిన ఓటు
- తెలంగాణ ఉద్యమకారుడు సామాజిక కార్యకర్త
- దారవత్ శ్రీను నాయక్



క్రైం కౌంటర్ న్యూస్ సూర్యాపేట, మార్చి 08

నేడూ ఓట్లు వేసే ఓటర్ అభ్యర్థి మంచివాడ? చెడ్డ వాడ? అనవసరం అని ఎక్కువ ఎవడు ఇస్తే వారికే అమ్ముకునేందుకు ఓటర్ స్లిప్ లు పట్టుకొని తిరిగిన పట్టణ వాసులు పైసలు అందే దాక ఇంట్లోనుండి కదలని ఓటరు. ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్న ఇంకొక అభ్యర్థి ఉంటే ఇంకొంత పైకం వచ్చు అన్నట్టు ఆలోచించిన ఓటర్. అందరి దగ్గర నుండి డబ్బులు తీసుకొని ఎక్కువ ఇచ్చినవారిని గెలిపించి తక్కువ ఇచ్చిన వారిని ఓడించారు. పై పరిణామాలను గమనిస్తూ రాబోతున్నా ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలలో పోటీ చేసీ ప్రజా సేవ చేయాలనుకుంటున్న మంచి విలువలు, ఆశయం ఉన్న అభ్యర్థులు సహీతం వెనుకాడుతున్నారు. ప్రజాస్వామ్య దేశంలో అంబేద్కర్ మహానీయులు కల్పించిన ఓటు హక్కు అనే వజ్రాయుధం కాస్త అంగట్లో సరుకుగా మారి చులకనైపోయింది. ఓటర్లు ఎన్నికల షెడ్యూల్ వచ్చేదాకా భారతీయుడు సినిమాలో కమలహాసన్ లాగా ఉంటారు. షెడ్యూల్ రాగానే అపరిచితుడు పైసాసూరుడి రూపంలో విరుచుకోపడతారు. పాషవికమైన తోడేళ్ళాల మారిపోతారు. అభ్యర్థుల రక్తమాంసాలను పీక్కతింటారు. మందు కావాలి, విందు కావాలి. ఇది చాలదన్నట్టు అన్నా మనం అనుకున్న వాడు అటు ఇటు పోతుండు వాణ్ణి కూసోబెట్టి దావత్ ఇద్దాం అన్నా అని అభ్యర్థులను బ్లాక్ మెయిల్ చేసి కడుపు నిండా తిని పీకల దాకా తాగిర్రు. రంగంలోకి దిగినంక వెనకడుగు వేయలేక గెలుపే లక్షంగా ముందడుగు వేస్తూ తల్లి, భార్య పుస్తెలు కుదువ పెట్టి డబ్బులు ఖర్చు పెట్టిర్రు. అన్నిటికి మించి తన భవిష్యత్తును 5 ఏండ్లకు తాకట్టు పెడుతునందుకు డబ్బులు కావాలి. అభ్యర్థి గెలిచినోడైనా ఓడినోడైనా నాశనం ఐపోవాలి. ఈ పరిస్థితిలో గెలిచినోడు డబ్బు సంపాదనే లక్షంగా పనిచేస్తాడు, ఓడినోడు ఆర్థికంగా చితికిపోయి రోడ్డున పడతాడు. ఓడినోడు కౌంటింగ్ కేంద్రాల దగ్గర ఏడిస్తే గెలిచినోడు తెల్లారి తెచ్చిన అప్పులు ఎలా తీరుతాయని ఇంటి దగ్గర ఏడ్చిర్రు. అభ్యర్థులు అందర్ని ఏడ్పించిన ఘనత ఓటర్లకే దక్కింది. ఈ ఒరవడి సమాజానికి మంచిది కాదు. నిజాయితీగా సేవ చేసే వారిని ఓడగొట్టుకొని,,, లంగలను, దొంగలను, త్రాగుబోతులను, రౌడీలను, పెట్టుబడి దారులను గెలిపించుకొని వాడేం చేయలేదు, వీడేం చేయడు అని అత్యంత అవినీతిపరుడైనా ఓటర్ మహాశయులు నీతులు పలకడం కొస మెరుపు అని మారాల్సింది నాయకులు కాదు ప్రజలు మారాలి అని సామాజిక కార్యకర్త మరియు తెలంగాణా ఉద్యమ కారుడు దారవత్ శ్రీను నాయక్ అన్నారు.

# ఫైనల్‌లో న్యూజిలాండ్ చిత్తు..!

- టీ20 ప్రపంచకప్ 2026 విజేతగా భారత్
- ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై జయభేరీ
- వరుసగా రెండోసారి విజేతగా టీమిండియా



టీ20 ప్రపంచకప్ 2026 విజేతగా భారత్ అవతరించింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో తొలిసారిగా వరుసగా రెండో ఎడిషన్‌లో ఛాంపియన్‌గా అవతరించింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచులో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి.. టీ20 ప్రపంచకప్ చరిత్రలో మూడోసారి జగజ్జేతగా నిలిచింది. భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో వరుసగా రెండుసార్లు విజేతగా నిలిచిన జట్టుగా అవతరించింది. ఆదివారం గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు స్కోరు చేసింది. అనంతరం న్యూజిలాండ్‌ను 154/10కే పరిమితం చేసి, సూపర్ విక్టరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో 256 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్.. ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై కివీస్ జయభేరీ సాధించడంలో కీలకపాత్ర పోషించిన ఫిన్ అలెన్.. ఈసారి త్వరగానే పెవిలియన్ చేరిపోయాడు. 7 బంతుల్లో 9 రన్స్ చేసి.. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఆ తర్వాత రచిన్ రవీంద్ర (1), గ్లెన్ ఫిలిప్స్ (5), మార్క్ చాప్‌మన్ (3) త్వరగానే పెవిలియన్ చేరిపోయారు. దీంతో 47 పరుగులకే కివీస్ 3 వికెట్లు కోల్పోయింది. అయితే ఓ పక్క వికెట్లు పడుతున్నా.. విధ్వంసకర ఓపెనర్ టిమ్ సెఫర్ట్ క్రీజులో ఉండటంతో కివీస్ విజయంపై ఆశలు కోల్పోలేదు. కానీ వరుణ్ చక్రవర్తి.. టిమ్ సెఫర్ట్‌కు చెక్ పెట్టాడు. 26 బంతుల్లో 52 రన్స్ చేసిన తర్వాత అతడిని పెవిలియన్‌కు పంపించాడు. దీంతో న్యూజిలాండ్ ఓటమి దాదాపుగా ఖరారైపోయింది. ఛేదించాల్సిన లక్ష్యం భారీగా ఉండటంతో కివీస్.. ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు న్యూజిలాండ్.. 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్.. 96 పరుగుల తేడాతో విక్టరీ నమోదు చేసింది. భారత బౌలర్లలో పేస్ గన్ జస్‌ప్రీత్ బుమ్రా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్ మూడు వికెట్లు తీశాడు. హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. వీరితో పాటు ఇషాన్ కిషన్ కూడా.. న్యూజిలాండ్‌ను తక్కువ స్కోరుకు పరిమితం చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ఏకంగా మూడు క్యాచ్‌లు (టిమ్ సెఫర్ట్, రచిన్ రవీంద్ర, డేరిల్ మిచెల్) పట్టాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్..

3లో

# హెచ్. పి. వి. టీకా, మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచం.





- సూర్యాపేట జిల్లాలో మార్చి 8 నుంచి హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మార్చి 07 ( గురునాథం జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లాలో బాలికల ఆరోగ్య రక్షణ కోసం హెచ్‌పీవీ టీకా కరణ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పెండెం వెంకటరమణ తెలిపారు. 14 సంవత్సరాలు పూర్తిచేసి 15 సంవత్సరాలు పూర్తి కాని బాలికలకు ఈ టీకాను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా ఆసుపత్రి, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి ఏరియా ఆసుపత్రులు నడిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. కె. కోటిరత్నం మాట్లాడుతూ, జిల్లాలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. సూర్యాపేట జిల్లా మొత్తం జనాభా 11,96,409 ఉండగా, అందులో 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలు పూర్తి కాని బాలికలు సుమారు 1 శాతం ఉంటారని అంచనా వేయగా, మొత్తం 11,964 మందికి ఈ టీకా అవసరం ఉంటుందని చెప్పారు.

నిర్దిష్ట ప్రమాణాలను పాటిస్తూ శిక్షణ పొందిన వైద్య సిబ్బంది ద్వారా టీకా ఇవ్వనున్నట్లు వివరించారు. స్త్రీలలో ప్రాణాంతకంగా మారే గర్భకోశ కంఠపు క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ కోసం ఈ హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమావైరస్) వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అందువల్ల తల్లిదండ్రులు తమ బాధ్యతగా 01-04-2011 నుండి 31-03-2012 మధ్య జన్మించిన అర్హత గల బాలికలను సంబంధిత వ్యాక్సినేషన్ కేంద్రాలకు తీసుకువెళ్లి టీకా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. టీకా తీసుకునే సమయంలో బాలికలు జనన తేదీ నిర్ధారణకు సంబంధించిన ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావాలని, తల్లి లేదా తండ్రి సమక్షంలో సమ్మతి పత్రం సమర్పించి టీకా తీసుకోవాలని సూచించారు. అలాగే వచ్చే నెల నుంచి జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా కూడా ఈ టీకా అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. టీకా గురించి ఎలాంటి అపోహలు లేదా సందేహాలు ఉంటే సమీప ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, ఎన్‌జీఓ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బందికి సహకరించి జిల్లాలో 100 శాతం టీకా జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల పట్ల సహృదయం చాటుకున్న అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ. నవీన్ కుమార్.





క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, అనంతగిరి. మార్చి 07 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండలం అనంతగిరి పోలీస్ స్టేషన్ కి చెందిన ఎస్సై నవీన్ కుమార్ విద్యార్థుల పట్ల సహృదయం కలిగి అనంతగిరి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులు పరీక్ష రాయుటకు సన్నద్ధమైన సందర్భంలో పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వారు స్వయంగా పరీక్ష ఫ్యాడ్ లను అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి ఉత్తమ పౌరులుగా ఎదగాలని, తమ తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో, తమ పిల్లలు భవిష్యత్తులో మంచి స్థాయిలో విద్యాబుద్ధులు నేర్చుకుని, చదువుతున్న విద్యలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి, ప్రతి ఒక్కరూ ప్రథమ శ్రేణులలో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరూ ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించి వారి తల్లిదండ్రులకు, చదువుతున్న స్కూల్ కు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించుకొని సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని మరోసారి వారు విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, గుడిబండ. మార్చి 07 ( గురునాథం జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం శనివారం గుడిబండ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గుడిబండ గ్రామానికి విచ్చేసిన మండల పరిపాలన అధికారులతో గుడిబండ హైస్కూల్లో పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యం పిల్లల భద్రత డ్రగ్స్ నిర్మూలన విద్య పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య అధ్యక్షతన పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా హైస్కూల్లో ఉన్నటువంటి ఆహార పదార్థాలను వాటి నాణ్యతను పరిశీలించడం జరిగింది . అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత లో భాగంగా హైస్కూల్లో అంతా శుభ్రం చేయించడం జరిగింది . అదేవిధంగా పదో తరగతి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్, ఎంపీ ఈవో. రాంబాబు, ఏఈ. మూర్తి, గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది. పదో తరగతి పరీక్షల్లో గుడిబండ గ్రామం అత్యధిక ఉత్తీర్ణ శాతం సాధించాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయసింహారెడ్డి, వార్డ్ మెంబర్ వంశీ, మాదాసి నాగరాజు, పులి గామయ్య, సీఎం శీను, మాదాసి రాందాసు, హెచ్ఎం విమల కుమారి మేడం, మరియు గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.





## కే.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక.










క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మార్చి 07 ( గురునాథం జిల్లా బ్యూరో )

స్థానిక కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. హదాసరాణి ఆధ్వర్యంలో 06/07/2026 శుక్రవారం ప్రారంభించారు.ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేవ్యాధులు దరిచేరవని,ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలపట్ల అవగాహన కలిగిఉండాలని తెలిపారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఈనెల 6 వ తేదీ నుండి జూన్ 12 వరకు మొత్తం 99 రోజులు కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.చందాఅప్పారావు మాట్లాడుతూ ప్రగతి ప్రణాళిక లో భాగంగా యువత అభివృద్ధి, సంక్షేమం, క్రీడలు, గ్రామాభివృద్ధి వంటి అనేక అంశాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, జాతీయ సేవాపథకం వలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 40 డిగ్రీలు దాటిన ఎండలు..



తెలంగాణలో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. నేడు కూడా పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు మండిపోతాయని.. వడ గాలులు వీచే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి మెుదటి వారంలోనే నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. భానుడి భగభగలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. పది తర్వాత రోడ్లపైకి రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. నేడు (మార్చి 8) హైదరాబాద్ నగరంలో పాటు చాలా జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతాయని చెప్పారు. ముఖ్యంగా ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 40 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు నమోదయ్యే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఆకాశం పూర్తిగా నిర్మలంగా ఉండటం వల్ల సూర్యరశ్మి నేరుగా భూమిని తాకుతుందని.. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తీవ్రమైన ఉక్కపోత, వేడి ఎక్కువగా ఉంటుందన్నారు. ఆ సమయంలో బయటకు రాకుండా ఉంటేనే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. తెలంగాణలోని ఉత్తర, తూర్పు జిల్లాల్లో ఎండ ప్రభావం మరీ ఎక్కువగా ఉండనుందని చెప్పారు. నిజామాబాద్, ఆదిలాబాద్, రామగుండం ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 36 డిగ్రీల మార్కును దాటాయని చెబుతున్నారు. నేడు ఈ జిల్లాల్లో పొడి గాలులు వీచే అవకాశం ఉందని.. ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని చెబుతున్నారు. ఈ మేరకు ఎండ తీవ్రత నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణిలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలంటున్నారు. ఆహారం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని తేలికపాటి త్వరగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని పండ్ల రసాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వలంటున్నారు. దాహం వేయకపోయినా తరుచూ నీళ్లు తాగాలని తద్వారా శరీరం డీహైడ్రేషన్‌కు గురి కాదని అంటున్నారు. మసాలా ఫుడ్స్, మద్యం, సిగరెట్లకు దూరంగా ఉండాలని చెబుతున్నారు.

## ఆకాశమే హద్దుగా మహిళ సమాజం ఎదగాలి.



కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మార్చి 07 ( గురునాథం జిల్లా బ్యూరో )

ఆకాశమే హద్దుగా మహిళా సమాజం ఎదగాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పద్మావతి రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యంగా మారిన మహిళలు అన్నింటా సమాజంతో పోటీ పడాలని పిలుపునిచ్చారు. అంతరిక్షంలో సైతం మగువ అడుగు పెట్టిన సందర్భాన్ని ఆమె ఉటంకిస్తూనే వీరనారి ఝాన్సీ లక్ష్మీ బాయి,రాణి రుద్రమదేవి,దివంగత ప్రధాని ఇందిరగాంధీ స్ఫూర్తిని అలవరచుకుని అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని ఆమె ఉద్బోధించారు.

## జూనియర్ కాలేజీల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం..!



తెలంగాణ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాల విద్యార్థులకు వారానికి మూడు రోజులు రాగి జావ, మిగిలిన మూడు రోజులు పాలు పంపిణీ చేయాలని డిసైడ్ అయింది. దీని ద్వారా దాదాపు 19 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. ఇక తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో వచ్చే ఏడాది నుంచి అల్పాహార పథకం అమల్లోకి రానుంది. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. వచ్చే విద్యా సంవత్సరం (2026-27) నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అల్పాహార పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దాంతో పాటుగా విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారంలో మూడు రోజుల పాటు పాలు అందజేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. గత నెల 26న విద్యాశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించరు. ఈ సమీక్ష సందర్భంగా స్కూల్ విద్యార్థులకు పాలు కూడా అందించాలని నిర్ణయించారు. ప్రస్తుతం గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు వారంలో మూడు రోజుల పాటు రాగి జావ అందిస్తున్నారు. మిగిలిన మూడు రోజుల పాటు విద్యార్థులకు పాలను సరఫరా చేయాలని విద్యాశాఖ ప్రతిపాదిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 19 లక్షల మంది విద్యార్థులున్నట్లు విద్యాశాఖ అధికారులు గుర్తించారు. వారందరికీ పాలు అందించేందుకు కసరత్తు చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా బ్రేక్‌ఫాస్ట్ అమలు కానుంది. రాష్ట్రంలోని 430 జూనియర్ కాలేజీల్లో 1.80 లక్షల మంది ఇంటర్ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వారికి కూడా పాలు అందిస్తారా? లేదా? అనే విషయంపై ప్రస్తుతానికి స్పష్టత రాలేదు. ఇంటర్ విద్యాశాఖ మాత్రం స్కూల్ విద్యార్థులకు అమలు చేసేవన్నీ తమకూ వర్తింపజేయాలని కోరుతోంది. దీనిపై సర్కార్ నిర్ణయం తీసుకోనుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ-స్కూల్స్‌గా మారుస్తూ వాటిని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య రక్షణ కోసం 'ఆరోగ్య లక్ష్మి' పథకం ద్వారా ప్రతిరోజూ పౌష్టికాహారాన్ని అందిస్తోంది. 7 నెలల నుంచి 6 ఏళ్ల వరకు ఉన్న చిన్నారులకు పాలు, ఉడికించిన గుడ్లు, బాలామృతం, రుచికరమైన భోజనం అందిస్తున్నారు. గర్భిణులు బాలింతలకు రోజుకు ఒక పూట పూర్తి భోజనం (అన్నం, పప్పు, కూరగాయలు), 200 మి.లీ. పాలు, ప్రతిరోజూ ఒక గుడ్డు అందిస్తున్నారు. అదనంగా ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు, సూక్ష్మ పోషకాలతో కూడిన ఆహారాన్ని సరఫరా చేస్తూ రక్తహీనత నివారణకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు.



సూర్యాపేట జిల్లా ఎస్పి కె. నరసింహ.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మార్చి 07 ( గురునాథం జిల్లా బ్యూరో )

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా జిల్లా ఎస్పి నరసింహ జిల్లా లోని మహిళలందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు గౌరవం,సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.నేటి తరం మహిళలు విద్య,ఉద్యోగం,వ్యాపారం,క్రీడలు, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.

మహిళల భద్రత రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.

మహిళల భద్రత కోసం ప్రభుత్వం పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాల్లో షీ టీమ్,కళ జాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలు తమ హక్కులు,చట్టాలు మరియు భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ రైతులకు తీపి కబురు..



వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి నేరుగా రైతుల ఖాతాల్లోకే జమ చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వానాకాలం సీజన్ సన్నద్ధతపై నిర్వహించిన సమీక్షలో.. రైతు వేదికల్లో సౌర విద్యుత్ ప్యానెళ్ల ఏర్పాటుకు నిర్ణయించారు. 1.50 కోట్ల ఎకరాల సాగు అంచనాతో 11.50 లక్షల టన్నుల యూరియా కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. ఎరువుల సరఫరాలో ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, రైతులకు ఆర్థిక వెసులుబాటు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు తీపి కబురు చెబుతూ వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా లబ్ధిదారులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకే జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. శనివారం సచివాలయంలో వానాకాలం సీజన్ సన్నద్ధతపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు. ఇక నుంచి వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి బదిలీ చేస్తామని స్పష్టం చేశారు. యాంత్రీకరణ పథకంలో ఎంపిక చేసిన యంత్ర పరికరాలకు ఇప్పటి వరకు రైతులు వాటా చెల్లించిన అనంతరం ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ నిధులను కంపెనీలకు విడుదల చేస్తోందని చెప్పారు. ఏప్రిల్ నుంచి రాయితీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. రైతు వేదికలలో సౌరవిద్యుత్ ప్యానెళ్ల ఏర్పాటుకు నిర్ణయించామని స్పష్టం చేశారు. రానున్న వ్యవసాయ సీజన్‌లో రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు పంట సాగు కోసం 11.50 లక్షల టన్నుల యూరియా కేటాయించాలని కేంద్రాన్ని కోరామన్నారు. సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ఈ సందర్భంగా అధికారులను తుమ్మల ఆదేశించారు.

### రాగి పంట వ్యర్థాలతో ప్యాకింగ్ ఉత్పత్తులు

రాగి పంట నుంచి వచ్చే వ్యర్థాలతో ప్యాకింగ్ ప్రొడక్ట్స్ తయారు చేసే టెక్నాలజీని హైదరాబాద్‌లోని భారతీయ రసాయన సాంకేతికత పరిశోధన సంస్థ(××జు) సైంటిస్టులు అభివృద్ధి చేశారు. పంట పండించాక మిగిలిపోయే రాగి కంకులు, పొట్టు, కాండం, ఆకులను సాధారణంగా రైతులు పారవేస్తుంటారు. ఈ వ్యర్థాల్లోని ప్రతి భాగాన్ని విడదీసి వాటి నుంచి అల్ఫా సెల్యులోజ్, నానో క్రిస్టలైన్ సెల్యులోజ్ మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్‌లను పరిశోధకులు వెలికితీశారు. ఇందులో నానో సెల్యులోజ్ 55 శాతం స్ఫటికత కలిగి ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది మెరుగైన బలాన్ని, నాణ్యతను సూచిస్తుందని చెబుతున్నారు. నానో సెల్యులోజ్‌ను ప్యాకేజింగ్ పరిశ్రమలో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చునని తెలిపారు. మెడిసిన్ తయారీలో, వాహన రంగంలో బయో మెటీరియల్స్‌గానూ ఉపయోగించవచ్చునని చెప్పారు.




# ఫైనల్‌లో న్యూజిలాండ్ చిత్తు..!

# జగజ్జేతగా భారత్..





- టీ20 ప్రపంచకప్ 2026 విజేతగా భారత్
- ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై జయభేరీ
- వరుసగా రెండోసారి విజేతగా టీమిండియా




టీ20 ప్రపంచకప్ 2026 విజేతగా భారత్ అవతరించింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో తొలిసారిగా వరుసగా రెండో ఎడిషన్‌లో ఛాంపియన్‌గా అవతరించింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచులో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి.. టీ20 ప్రపంచకప్ చరిత్రలో మూడోసారి జగజ్జేతగా నిలిచింది. భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో వరుసగా రెండుసార్లు విజేతగా నిలిచిన జట్టుగా అవతరించింది. ఆదివారం గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు స్కోరు చేసింది. అనంతరం న్యూజిలాండ్‌ను 154/10కే పరిమితం చేసి, సూపర్ విక్టరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో 256 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్.. ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై కివీస్ జయభేరీ సాధించడంలో కీలకపాత్ర పోషించిన ఫిన్ అలెన్.. ఈసారి త్వరగానే పెవిలియన్ చేరిపోయాడు. 7 బంతుల్లో 9 రన్స్ చేసి.. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఆ తర్వాత రచిన్ రవీంద్ర (1), గ్లెన్ ఫిలిప్స్ (5), మార్క్ చాప్‌మన్ (3) త్వరగానే పెవిలియన్ చేరిపోయారు. దీంతో 47 పరుగులకే కివీస్ 3 వికెట్లు కోల్పోయింది. అయితే ఓ పక్క వికెట్లు పడుతున్నా.. విధ్వంసకర ఓపెనర్ టిమ్ సెఫర్ట్ క్రీజులో ఉండటంతో కివీస్ విజయంపై ఆశలు కోల్పోలేదు. కానీ వరుణ్ చక్రవర్తి.. టిమ్ సెఫర్ట్‌కు చెక్ పెట్టాడు. 26 బంతుల్లో 52 రన్స్ చేసిన తర్వాత అతడిని పెవిలియన్‌కు పంపించాడు. దీంతో న్యూజిలాండ్ ఓటమి దాదాపుగా ఖరారైపోయింది. ఛేదించాల్సిన లక్ష్యం భారీగా ఉండటంతో కివీస్.. ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు న్యూజిలాండ్.. 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్.. 96 పరుగుల తేడాతో విక్టరీ నమోదు చేసింది. భారత బౌలర్లలో పేస్ గన్ జస్‌ప్రీత్ బుమ్రా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్ మూడు వికెట్లు తీశాడు. హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. వీరితో పాటు ఇషాన్ కిషన్ కూడా.. న్యూజిలాండ్‌ను తక్కువ స్కోరుకు పరిమితం చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ఏకంగా మూడు క్యాచ్‌లు (టిమ్ సెఫర్ట్, రచిన్ రవీంద్ర, డేరిల్ మిచెల్) పట్టాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. భారీ స్కోరు చేయడంలో టాప్-3 బ్యాటర్లు కీలకపాత్ర పోషించారు. సంజూ శాంసన్ (46 బంతుల్లో 89 రన్స్), అభిషేక్ శర్మ (21 బంతుల్లో 52 రన్స్), ఇషాన్ కిషన్ (25 బంతుల్లో 54 రన్స్) చేశారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో భారత్.. 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు స్కోరు చేసింది. ఇక ఈ విజయంతో టీమిండియా.. టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను నిలబెట్టుకుంది. టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్‌ను భారత్.. రోహిత్ శర్మ సారథ్యంలో అందుకుంది. తాజాగా డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగి.. మరోసారి విజేతగా నిలిచింది. మొత్తంగా టీమిండియా టీ20 ప్రపంచకప్ టైటిల్ సాధించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. 2007లో ధోనీ సారథ్యంలో.. 2024లో రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్ జగజ్జేతగా నిలిచింది. ముచ్చటగా మూడోసారి సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో పొట్టి ప్రపంచకప్ అందుకుంది.




# రాశి ఖన్నా మెరుపుల చీరలో ..



టాలీవుడ్ మరియు కోలీవుడ్ ప్రేక్షకుల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న అందాల నటి రాశి ఖన్నా సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫొటోషూట్‌లతో అభిమానుల మనసు దోచుకుంటూనే ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ధరించిన మెరుపుల చీర నెట్టింట సెన్సేషన్‌గా మారింది. వెండి తెరపై తన నటనతోనే కాకుండా, బయట తన ఫ్యాషన్ సెన్స్‌తో కూడా అందరినీ మంత్రముగ్ధులను చేసే రాశి, ఈసారి ఎంచుకున్న అవుట్‌ఫిట్ ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. మెరిసేటి ఆ చీరలో రాశి ఖన్నా ఒక దేవకన్యలా మెరిసిపోతూ కెమెరా కళ్లకు చిక్కింది. ఆ చీర డిజైన్ మరియు ఆమె కట్టుకున్న విధానం చూస్తుంటే ఫ్యాషన్ ప్రియులకు కనువిందుగా అనిపిస్తోంది. సాధారణంగా రాశి ఖన్నా ట్రెడిషనల్ మరియు మోడ్రన్ డ్రెస్‌లని చాలా క్లాసీగా క్యారీ చేస్తుంది, కానీ ఈ మెరుపుల చీరలో ఆమె పోజులు చూస్తుంటే కుర్రకారు గుండెల్లో సెగలు రేగుతున్నాయనడంలో సందేహం లేదు. ముఖంపై చిరునవ్వు, కళ్లలో మెరుపుతో ఆమె ఇచ్చిన ఒక్కో పోజు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆ చీరకి మ్యాచ్ అయ్యేలా ఆమె ధరించిన యాక్సెసరీస్ మరియు మేకప్ చాలా సహజంగా ఉంటూనే ఒక రాయల్ లుక్‌ని ఇచ్చాయి. ఫొటోగ్రాఫర్ ఎంచుకున్న బ్యాక్‌గ్రౌండ్ మరియు లైటింగ్ రాశిని ఒక అందమైన దృశ్యంలా ఆవిష్కరించాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు "అందానికి అసలైన నిర్వచనం రాశి ఖన్నా", "మెరుపుల చీరలో మెరిసే తార" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. సినిమా షూటింగ్లతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, తన అభిమానుల కోసం ఇలాంటి స్పెషల్ ఫొటోషూట్స్ చేస్తూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటం రాశికి అలవాటే. ఆమె సినిమాల విషయానికి వస్తే, ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతున్న ఈ భామ, అటు గ్లామర్ పరంగా ఇటు పర్ఫామెన్స్ పరంగా తన సత్తా చాటుతోంది. ఈ తాజా ఫొటోషూట్ కేవలం ఆమె ఫ్యాన్స్‌కే కాకుండా, ఫ్యాషన్ ప్రపంచంలో కొత్త ట్రెండ్‌ని సెట్ చేస్తోంది. పార్టీ వేర్ లేదా రిసెప్షన్ల కోసం ఇలాంటి సీక్విన్డ్ శారీస్ బెస్ట్ ఛాయిస్ అని రాశి నిరూపించింది. మొత్తం మీద రాశి ఖన్నా తన లేటెస్ట్ గ్లామరస్ లుక్‌తో మరోసారి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. ఈ అందాల సుందరి తన సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేసిన ఈ ఫొటోల వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం కేవలం గ్లామర్ ప్రదర్శన మాత్రమే కాకుండా, ఒక నటిగా తనలోని విభిన్న కోణాలను ఆవిష్కరించడమేనని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఆ మెరుపుల చీరపై పడుతున్న కాంతి కిరణాలు రాశి ఖన్నా చర్మఛాయను మరింత కాంతివంతంగా చూపిస్తుంటే, ఆమె వయ్యారంగా ఒలికించిన ఆ హొయలు చూసి ఫ్యాషన్ విశ్లేషకులు సైతం ఫిదా అవుతున్నారు. సాధారణంగా సెలబ్రిటీలు భారీ ఖరీదైన దుస్తులు ధరించినప్పుడు అవి వారి వ్యక్తిత్వాన్ని డామినేట్ చేసే అవకాశం ఉంటుంది, కానీ రాశి విషయంలో మాత్రం ఆ చీర ఆమె సహజ సిద్ధమైన సౌందర్యాన్ని ఎలివేట్ చేసేలా ఉంది. స్టైలిస్ట్ ఎంచుకున్న స్లీవ్‌లెస్ బ్లౌజ్ మరియు హెయిర్ స్టైల్ ఆమె భుజాల ఆకృతిని, గ్రేస్‌ను చాలా క్లాసీగా ప్రొజెక్ట్ చేశాయి. ప్రస్తుతం యువతలో ఈ 'సీక్విన్డ్' ట్రెండ్ బాగా నడుస్తోంది కాబట్టి, రాశి ఎంచుకున్న ఈ లుక్ రాబోయే పెళ్లిళ్ల సీజన్‌లో పెళ్లికూతుళ్లకు లేదా పార్టీలకు వెళ్లే యువతులకు ఒక గొప్ప ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తుంది. ఫొటోలలో ఆమె చూపులు నేరుగా కెమెరా వైపు చూస్తున్న తీరు ఒక పవర్‌ఫుల్ అటిట్యూడ్‌ని ప్రతిబింబిస్తుంటే, మరికొన్ని క్యాండీడ్ షాట్స్ ఆమెలోని సున్నితత్వాన్ని పరిచయం చేస్తున్నాయి. రాశి ఖన్నా కేవలం వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్రపంచంలో కూడా తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్‌ను సృష్టించుకుంది, అందుకే ఆమె పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే లక్షలాది లైకులు మరియు వేలాది షేర్లు విశేషం. ఆమె కెరీర్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లనే ఇలాంటి వెస్ట్రన్ మరియు ట్రెడిషనల్ ఫ్యూజన్ లుక్స్‌లో ఆమె పర్ఫెక్ట్‌గా ఒదిగిపోతోంది. సినిమాల పరంగా వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూనే, ఇలాంటి ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్ ద్వారా గ్లామర్ క్వీన్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోంది. ఈ కొత్త గ్లామర్ ట్రీట్ రాబోయే పెద్ద సినిమాల్లో ఆమెకు మరిన్ని అవకాశాలు తెచ్చిపెడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ట్రెండ్‌ను అనుసరించడం కంటే ట్రెండ్‌ను సెట్ చేయడమే లక్ష్యంగా సాగుతున్న రాశి ఖన్నా ప్రయాణం ఆమె అభిమానులకు ఎప్పుడూ అనుభూతిని ఇస్తూనే ఉంటుంది.

# బెంగళూరులో ఎన్టీఆర్ క్రేజ్...



మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ బెంగళూరు పర్యటన అభిమానుల సందడితో హోరెత్తింది. మహాదేవపురలోని కిమ్స్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన తారక్‌ను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఎయిర్‌పోర్ట్ నుంచి కార్యక్రమ స్థలం వరకు ఎక్కడ చూసినా అభిమానులే కనిపించగా "టైగర్" అంటూ నినాదాలతో స్వాగతం పలికారు. అభిమానుల తాకిడి కారణంగా కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు కూడా ఏర్పడ్డాయి. ఈ పర్యటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తెలుగు సినీ పరిశ్రమలో తన నటన, డ్యాన్స్, డైలాగ్ డెలివరీతో ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నాడు స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ . 'మ్యాన్ ఆఫ్ మాసెస్'గా అభిమానులు ముద్దుగా పిలుచుకునే తారక్‌కు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ముఖ్యంగా 'ఆర్ఆర్ఆర్' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన తర్వాత ఆయన క్రేజ్ మరింత పెరిగింది. ఎక్కడికి వెళ్లినా అభిమానులు భారీగా తరలివచ్చి ఆయనకు ఘన స్వాగతం పలకడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ బెంగళూరు పర్యటన కూడా అభిమానుల సందడితో కళకళలాడింది. మహాదేవపుర ప్రాంతంలో ఏర్పాటు చేసిన కిమ్స్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి తారక్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం కోసం ఆయన బెంగళూరు చేరుకున్నారన్న వార్త తెలిసిన వెంటనే అభిమానులు భారీగా అక్కడికి తరలివచ్చారు. ఎయిర్‌పోర్ట్ నుంచి హాస్పిటల్ వరకు ఎక్కడ చూసినా అభిమానుల హడావుడి కనిపించింది. తారక్‌ను ఒక్కసారి చూడాలని అభిమానులు గంటల తరబడి రోడ్ల పక్కన నిల్చొని ఎదురుచూశారు. ఆయన కార్ కనిపించగానే అభిమానులు "టైగరో టైగరో" అంటూ నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. చాలాకాలం తర్వాత ఎన్టీఆర్ పబ్లిక్ ఈవెంట్‌కు రావడంతో అభిమానులు మరింత ఉత్సాహంగా కనిపించారు. ఆసుపత్రి వద్ద ఆయన్ని చూసేందుకు పెద్ద ఎత్తున ఫ్యాన్స్ చేరుకోవడంతో ఆ ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. అభిమానుల భారీ తాకిడితో బెంగళూరులోని మహాదేవపుర, ఎలక్ట్రానిక్ సిటీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు కూడా ఏర్పడ్డాయి. సుమారు ఐదు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో సాధారణ ప్రయాణికులకు కొంత ఇబ్బంది కలిగింది. ట్రాఫిక్ పోలీసుల అంచనాలకు మించి అభిమానులు రావడంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేయడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈ పర్యటనకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎన్టీఆర్‌ను చూసేందుకు అభిమానులు రోడ్లపై పెద్ద ఎత్తున చేరుకున్న దృశ్యాలు నెటిజన్లను కూడా ఆశ్చర్యపరుస్తున్నాయి. కొన్ని వీడియోల్లో అభిమానులు "సీఎరో సీఎరో" అంటూ నినాదాలు చేస్తూ ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే, జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాలో ఎన్టీఆర్ భారీ యాక్షన్ అవతార్‌లో కనిపించనున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి.

# స్త్రీ శక్తికి సెల్యూట్

## మహిళా దినోత్సవం వేళ చిరంజీవి ఎమోషనల్ పోస్ట్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి మహిళా శక్తిని కొనియాడుతూ భావోద్వేగభరిత సందేశాన్ని పంచుకున్నారు. తన జీవితంలో కీలక పాత్ర పోషించిన మహిళలను గుర్తుచేసుకుంటూ ఆయన సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. తల్లి అంజనాదేవి, భార్య సురేఖ, కుమార్తెలు సుస్మిత, శ్రీజలతో పాటు కోడలు ఉపాసనను ప్రస్తావిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు ప్రేమతో, ధైర్యంతో ప్రపంచాన్ని ముందుకు నడిపించే శక్తి అని చిరంజీవి పేర్కొన్నారు. తెలుగు సినీ పరిశ్రమలో నాలుగు దశాబ్దాలకు పైగా తనదైన శైలిలో ప్రేక్షకులను అలరిస్తూ మెగాస్టార్ గా ప్రత్యేక గుర్తింపు సంపాదించిన చిరంజీవి కేవలం నటుడిగానే కాకుండా వ్యక్తిత్వంతో కూడా అభిమానుల మనసులు గెలుచుకుంటూ ఉంటారు. తన కుటుంబానికి , ముఖ్యంగా మహిళలకు ఇచ్చే గౌరవం గురించి చిరంజీవి ఎన్నో సందర్భాల్లో చెబుతూ వస్తుంటారు. తల్లి నుంచి భార్య , కుమార్తెల వరకు కుటుంబంలో ప్రతి మహిళ తన జీవితానికి బలం అని ఆయన ఎప్పుడూ చెబుతుంటారు. అందుకే కుటుంబ విలువలను గౌరవించే వ్యక్తిగా చిరంజీవికి ప్రత్యేక గుర్తింపు ఉంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చిరంజీవి మహిళా శక్తిని కొనియాడుతూ ఒక ఎమోషనల్ మెసేజ్‌ని పంచుకున్నారు. ఆయన చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషించిన మహిళలను గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా కృతజ్ఞతలు తెలిపారు. ' నా జీవితంలో తల్లి నుంచి నా జీవిత భాగస్వామి వరకు, నా కుమార్తెలు నుంచి నా కోడళ్ల వరకు, ప్రతి రూపంలో నాకు స్ఫూర్తినిచ్చిన మహిళలందరికీ నా హృదయపూర్వక వందనాలు. ప్రపంచాన్ని ప్రేమతో, ధైర్యంతో ముందుకు నడిపిస్తున్న ప్రతి మహిళకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ' అంటూ చిరంజీవి ట్వీట్ చేశారు. అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలందరికీ కూడా చిరంజీవి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు కేవలం కుటుంబాన్ని చూసుకునే వారు మాత్రమే కాదు , ప్రేమతో , ధైర్యంతో ప్రపంచాన్ని ముందుకు నడిపించే శక్తి అని ఆయన పేర్కొన్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com